విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 12, డిసెంబరు 2023 4 పేజీలు

రెండు రోజుల్లో పూర్తిస్థాయి విద్యుత్ సరఫరా

ఎస్పీడీసీఎల్ చైర్మన్, ఎండీ సంతోష రావు వెల్లడి

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు: రెండు రోజుల్లో గృహ తాగునీటి విద్యుత్ సర్వీసులకు పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా అందిస్తామని ఆంధ్ర ప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్,ఎండి సంతోష్ రావు తెలిపారు. సోమవారం విద్యుత్ భవన్ లోని స్కాడ కార్యాలయంలో విద్యుత్ పునరుద్ధరణ పనులు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖ సిబ్బంది ప్రాణాల సైతం లెక్కచేయకుండా యుద్ధప్రాతి పదికన విద్యుత్సరఫరాను పునరుద్ధరించారన్నారు. వ్యవసాయానికి సంబంధించి త్వరలోనే పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా చేస్తామని తెలిపారు. తుఫాను ప్రారంభమైన రోజున నెల్లూరు డివిజన్ పరిధిలోని 28 సబ్ స్టేషన్లలో విద్యుత్ సరఫరా నిలిచిపోగా అదే రోజున పునరుద్ధరించామని తెలిపారు.కావలి, గూడూరు పట్టణాల్లో కూడా తుఫాను ప్రారంభమైన రోజు సాయంత్రానికి విద్యుత్ సరఫరా అందించామని తెలిపారు. నెల్లూరు, గూడూరు, నాయుడుపేట, వెంకటగిరి, సూళ్లూరుపేట సబ్ డివిజన్లో కూడా త్వరగానే విద్యుత్ సరఫరా పునరుద్ధరించామని వివరించారు. నెల్లూరు జిల్లా సిబ్బంది సమిష్టిగా కష్టపడి ప్రజలకు తుఫాను ప్రభావంతో విద్యుత్ కష్టాలు లేకుండా చేశారని అభినందించారు. విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో కడప కర్నూలు అనంతపురం విశాఖపట్నం విజయవాడ నుంచి వచ్చిన బృందాలు విద్యుత్ కష్టాల నుంచి గట్టెక్కించారని కొనియాడారు. చీఫ్ జనరల్ మేనేజర్ గురవయ్య, ఓఎస్డి శ్రీనివాస్, ఎస్ఈ విజయన్, ఏఈలు పాల్గొన్నారు.

మరమ్మతులకు దిక్కు లేదు కానీ..రూ.100 కోట్లు మింగేశారు.!

మంత్రి కాకాణి, అధికారుల నిర్లక్ష్యంతో కనుపూరు కాలువ రైతులకు కష్టాలు

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:మరమ్మతులకు దిక్కులేదు గానీ, రూ.100 కోట్లు మింగేశారని టీడీపీ పొలిట్‌బ్యూ సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వెంకటాచలం మండలం కందలపాడు వద్ద కనుపూరు కాలువను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కందలపాడు సమీపంలో కనుపూరు కాలువ 40.7 కిలో మీటరువద్ద సైఫన్ సైడ్ వాల్, ధ్వంశమై ఏడాది గడుస్తున్నా ఇరిగేషన్ అధికారులకు పట్టించుకోలేదన్నారు. చెరువులోని నీరు కాలువ లోకి వెళ్లకుండా రైతులు ఇసుక బస్తాలతో కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇసుక బస్తాలేసి నప్పటికీ నీరు లీక్ అవుతుండటంతో ఆయకట్టు పరిధిలోని 300 ఎకరాల పంట సాగు కష్టమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.50వేలు ఖర్చుపెట్టి

2లో

14వ తేదీ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:14వ తేదీ జరిగే ధర్నాలో జయప్రదం చేయండి అఖిలపక్షాల రౌండ్ టేబుల్ సమావేశం పిలుపు ఇటీవల సంభవించిన తుఫాన్ సహాయ క చర్యలలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం అభిప్రాయపడింది సోమవారం నెల్లూరులోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ తెలుగుదేశం సిపిఎం కాంగ్రెస్ పార్టీలతోపాటు పలు రైతు సంఘాల నాయకులు కూడా పాల్గొన్నారు ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల సుభవించిన తుఫాన్ కు రైతులు పూర్తిగా నష్టపోయినారని, వేలాది ఎకరాలు వరి నాట్లు మునిగిపోయాయని అదేవిధంగా అరటి తమలపాకు పొగాకు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి, రోడ్లు పూర్తిగా గుంటల మాయమైపోయినాయని తక్షణం వాటన్నిటిని మరమ్మత్తు చేయాలని అదేవిధంగా రైతులను తక్షణం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ గాంధీ బొమ్మ వద్ద నుండి ప్రదర్శన గా బయలుదేరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించబడుతుందని కావున అన్ని వర్గాల ప్రజలు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం సమావేశం ఈ సమావేశంలో సిపిఐ నాయకులు సిరాజ్, ఆనంద్, వి రామరాజు, ఆదినారాయణ, రైతు సంఘం నాయకులు షాన్వాస్, బలిజేపల్లి వెంకటేశ్వర్లు, ఏఐటియుసి నాయకులు శంకర్ కిషోర్ కే ఆంజనేయులు,ఏఐవైఎఫ్ నాయకులు మున్నా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దర్గా బాబు, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, సిపిఎం నాయకులు మోహన్ రావు మాదాల వెంకటేశ్వర్లు మూలే వెంగయ్య, పుల్లయ్య, ఓ వి కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫయాజ్, రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి చిరసాని కోటిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 27 నుండి మున్సిపల్ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె

విశాలాంధ్ర - కావలి : తమ సమస్యలు పరిష్కరించాలని అనేక సార్లు ప్రభుత్వానికి విన్నవించిన పట్టించుకోకపోవడంతో తమ డిమాండ్ల సాధన కై డిసెంబర్ 27వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేపడుతున్నట్లు ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లి అంకయ్య తెలిపారు. సోమవారం కావలి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి సమ్మె నోటీసును మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్ళు అయినా వాటికి పరిష్కారం మాత్రం చూపలేదన్నారు. డైలీ వేజ్ కార్మికులను అప్కాస్‌లో చేర్చుకోవాలని, పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, పని ముట్లు ఇవ్వాలని, అవుట్ సోర్సింగ్, పర్మినెంట్ కార్మికులకు సబ్బులు, కొబ్బరి నూనెలు, చెప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుంజి కిషోర్, పట్టణ అధ్యక్షులు యేండ్లూరి ఆదినారాయణ, కార్యదర్శి తన్నీరు వెంకటేష్, ప్రభావతి, వేణు, రాజేష్, రమాదేవి, శ్రీనివాసులు, నాగరాజు పాల్గొన్నారు.

ప్రాంతీయ విద్యా కేంద్రం భవన నిర్మాణానికి స్థల పరిశీలన

తాత్కాలికంగావిఆర్ కళాశాలలో ఏర్పాటు :జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వెంకటాచలం మండలం కనుపూరు బిట్-2 గ్రామంలో ఏర్పాటు చేయనున్న ప్రాంతీయ విద్యా కేంద్రం భవన నిర్మాణానికి స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ సోమవారం పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, పాండిచ్చేరి రాష్ట్రాలకు సంబంధించి ప్రాంతీయ విద్యా కేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వం జిల్లాకు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని కనుపూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ పరిశీలించి, రైతులతో మాట్లాడారు. భవన నిర్మాణాలకు స్థలం అవసరమని, రైతుల భూములకు ప్రభుత్వం నుంచి మంచిధర ఇప్పిస్తామని,రైతులందరూ విద్యా కేంద్రం ఏర్పాటుకుభూములిచ్చి సహకరించాలని కలెక్టర్ కోరారు. అనంతరం నెల్లూరు నగరంలోని విఆర్ కళాశాలలో ప్రాంతీయ విద్యా కేంద్రం తాత్కాలికంగా ఏర్పాటుకు భవనాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రాంతీయ విద్యా కేంద్రం ఏర్పాటుకు అన్ని వసతులతో తాత్కాలిక గదులను కేటాయించాలని విఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కు సూచించారు.

17న రాష్ట్రస్థాయి విద్యా సదస్సు :

కేంద్ర పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ ఈనెల 17న జిల్లాలో పర్యటిస్తారని కలెక్టర్ తెలిపారు. ఎన్సీఈఆర్టీ ఆధ్వర్యంలో జిల్లాకు మంజూరైన ప్రాంతీయ విద్యా కేంద్రం ఏర్పాటుకు వెంకటాచలం మండలం కనుపూరులో స్థలాన్ని సంజయ్ కుమార్ పరిశీలిస్తారని చెప్పారు. అనంతరం నేషనల్ కరికులం ఫ్రేమ్ వర్క్ పై నెల్లూరు వెంకటేశ్వర కస్తూర్బా కళాక్షేత్రంలో నిర్వహించే రాష్ట్రస్థాయి సదస్సులో ఆయన పాల్గొంటారని, ఈ సదస్సుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులు, ఏపీసీలు, ఆర్జేడీలు, డైట్ ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు హాజరుకానున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈసదస్సుఅనంతరంవిఆర్ కళాశాలలో ప్రాంతీయ విద్యా కేంద్రం ఏర్పాటుకు తాత్కాలిక భవనాలను సంజయ్ కుమార్ పరిశీలిస్తారన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, డిఇఓ గంగా భవాని, తహశీల్దారు నరేష్ పాల్గొన్నారు

ప్రాచీన తెలుగు విశిష్ట కేంద్రంలో భారతీయ భాషా ఉత్సవం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: భారతీయ భాషా సంస్థ, మైసూరు మరియూ ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, వెంకటాచలం, వారి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారంమహాకవి భారతీయార్ శత జయంతి సందర్భంగా సభను ఘనంగా నిర్వహిం చారు. డా.రాంబాబు ప్రార్థనతో ప్రారంభమైన సభ, తొలుత భారతీయ భాషా సంస్థ సంచాలకులు ఆచార్య శైలేంద్ర మోహన్ వర్చువల్‌గా ప్రారంభిస్తూ మహాకవి భారతీయార్ భాషా సాహిత్యాలకు చేసిన సేవలను గుర్తుచేశారు. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్య యన కేంద్రం సంచాలకులు, ఆచార్య మాడభూషి సంపత్‌కుమార్ సభకు అధ్యక్షత వహించి తమ విశేష ప్రసంగలో సుబ్రహ్మణ్యభారతి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం హైదరాబాదు నుండి విచ్చేసిన తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య కె.యాదగిరి భారతీయ భాషల్లో ఏకత్వంపై ప్రసంగించారు. తిరుపతి ఐ.ఐ.టి నుంచి విచ్చేసిన అడ్లూరి రఘురామరాజు భారతీయ భాషల్లో సాంకేతిక విద్య ప్రాధాన్యత గురించి వివరించారు. తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆచార్యులు పేట శ్రీనివాసులు వర్తమాన పరిస్థితుల్లో భారతీయ సాహిత్యం అనే అంశంపై ప్రసంగించారు. భోజన విరామానంతరంజరిగిన బహుభాషా కవి సమ్మేళనంలో నెల్లూరు వాసియైన ఆంగ్లకవి మైదవోలు వెంకటశేష సత్యనారాయణ రచించిన 'రైం-రిథం-ఇమేజరీ" అన్న ఆంగ్ల కవితా సంపుటిని ఆచార్య కె.యాదగిరి ఆవిష్కరించారు. బహుభాషా కవి సమ్మేళనానికి అధ్యక్షులు, అరసం ఆం.ప్ర. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అంతర్జాతీయ కవి డా.పెరుగు రామకృష్ణ కవిని సమగ్రంగా పరిచయం చేశారు. ఈ బహుభాషా కవిసమ్మేళనంలో మైదవోలు వెంకటశేష సత్యనారాయణ, రాజేంద్రసింగ్ ఠాకూర్ ఆంగ్ల కవితలు వినిపించారు, కె.సంజీవరెడ్డి కన్నడ కవిత వినిపించగా, డా.వై.శైలజ హిందీ కవిత వినిపించారు. డా.మాడభూషి మహాకవి భారతి రచించిన తమిళకవితఅనువాదంవినిపించారు. డా.పాతూరి అన్నపూర్ణ, డా.పెళ్ళూరి సునీల్, డా.పెరుగు రామకృష్ణ, డా.కె.కరుణశ్రీ, డా.టేకుమళ్ళ వెంకటప్పయ్య, నల్లు రమేష్ తమ తెలుగు కవితలను వినిపించి అలరించారు. కవులను సంచాలకులు మాడభూషి సంపత్‌కుమార్ ఘనంగా సత్కరించారు. అనంతరం వారం రోజులుగా వివిధ పాఠశాలలు, కళాశాలల్లో జరిగిన పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందించారు. డా.బడిగె ఉమేష్ వందన సమర్పణ చేశారు.

రూ.100 కోట్లు మింగేశారు.!

(మొదటి పేజీ తరువాయి)

సైడ్ కాలువ కట్టేందుకు కూడా దిక్కులేకుండా పోయిందన్నారు. 40.2 కిలోమీటరు వద్దసైడ్ వాల్ పడిపోయినా ఎవరూ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వదిలేయడం శోచనీయమన్నారు. అక్కడ 300 ఎకరాలకు సంబంధించిన రైతులు కూడా సాగుపై అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటి వరకు వ్యవసాయానికి అవసరమైన త్రీఫేజ్ కరెంట్ సరఫరా ఇవ్వకుండా అధికారులు, మంత్రి కాకాణి ఏం చేస్తున్నారని ఆయన నిలదీశారు. వారం రోజులుగా పల్లెల్లో తాగునీటి సరఫరా లేక రూ.20 పెట్టి క్యాన్లు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో టిట్లీతుఫాను శ్రీకాకుళం జిల్లాను అతలా కుతలం చేస్తే సామాన్య పరిస్థితులు నెలకొనే వరకు సీఎంతో పాటు మంత్రులందరం అక్కడే ఉండి సహాయ చర్యలను పర్యవేక్షించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 24 గంటల్లోనే జనరేటర్ల ద్వారా తాగునీటి సరఫరా పథకాలను అమలు చేశామన్నారు. ఇప్పుడు నెల్లూరులో వారం గడుస్తున్నా దిక్కు లేని పరిస్థితి వుందన్నారు. కనుపూరు కాలువ కింద పంటకు నీళ్లు ఇచ్చినప్పటికీ నిర్వహణ సరిగాలేక రైతులు ఇబ్బంది పడాల్సి వస్తోందన్నారు. తట్ట మట్టి ఎత్తకుండానే ఇరిగేషన్ పనులపేరుతో సర్వేపల్లి నియోజకవర్గంలో 100కోట్లుఎత్తేశారు. కానీ, కనుపూరు కాలువ మరమ్మతులకు దిక్కులేదని సోమిరెడ్డి విమర్శించారు.

నీట మునిగిన నారు మడులను పరిశీలించిన దినేష్ రెడ్డి

విడవలూరు-విశాలాంధ్ర: మిచౌంగ్ తుఫాన్ వలన నీట మునిగిన నారుమడులను సోమవారం విడవ లూరులోని మన్మధరావుపేటలో కోవూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పొల్లం రెడ్డి దినేష్ రెడ్డి పరిశీలించారు. అలాగే నాటు వేసి దెబ్బ తిన్న పొలాలను కూడా పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ఇప్పటివరకు దెబ్బతిన్న నారుమడులను నాటిన పొలాలను పరిశీలించలేదని అన్నారు. ప్రతి రైతు పదివేల నుండి 20వేల రూపాయల వరకు నష్టపోయారని వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట టిడిపి నాయకులు, మాతూరు శ్రీనివాసులు రెడ్డి, చెముకుల చైతన్య , ఇమామ్ భాష ,సత్యం రెడ్డి శేషయ్య ,బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నీటి విడుదలలో పక్షపాతం తగదు

విశాలాంధ్ర - కావలి : నీటి విడుదలలో కావలి కాలువ పట్ల పక్షపాతం తగదని సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కండ్లగుంట మదుబాబు నాయుడు పేర్కొన్నారు. సోమవారం కావలి ఆర్డీవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, నాయకులు ఒక ప్రాంతం కే నీటి కేటాయింపులు చేస్తున్నారని, నీరు పుష్కలంగా ఉన్నా కూడా కావలి కాలువ ఆయకట్టుకు నీటిని విడుదల చేయడం లేదన్నారు. వెంటనే రైతులకు నీటిని విడుదల చేసి పంటలు పండించుకునేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ మదురెడ్డి, మాజీ కావలి కాలువ డీసీ చైర్మన్ దగుమాటి మాల్యాద్రి రెడ్డి, పూనురు భాస్కర్ రెడ్డి, స్వర్ణ కొండప నాయుడు, లింగంగుంట దశయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఫాగింగ్ చేయించిన సర్పంచి.కొల్లూరి లక్ష్మమ్మ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలం నేకునాంపురం గ్రామపంచాయతీ పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమలను నివారించేందుకు ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచి కొల్లూరు లక్ష్మమ్మ, కొల్లూరి గోవిందు, పంచాయతీ కార్యదర్శి ఎం మాధవి ఆధ్వర్యంలో భాగింగ్ కార్యక్రమం నిర్వహించారు.గ్రామమంతా తిరిగి ఫాగ్గింగ్ చేయించారు. డ్రైనేజీలలో నీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయించాలని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ కొల్లూరు లక్ష్మమ్మ, కొల్లూరు గోవింద్, పంచాయతీ కార్యదర్శి ఎం మాధవి గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆట పాటలతో ఎల్డర్స్ క్లబ్ వన భోజనాలు

విశాలాంధ్ర - కావలి : ఎల్డర్స్ క్లబ్ ఆధ్వర్యంలో కులాతీతంగా సంఘటిత భావంతో ఆట పాటలతో వినోదాత్మకంగా కార్తీక వనభోజనాల కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్తీక మాసం చివరి సోమవారం నాడు ఐదేళ్ల క్రితం "ఎల్డర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ " కు అనుబంధంగా కావలిలో స్థాపించబడిన ఎల్డర్స్ క్లబ్ ఆధ్వర్యం లో కార్తీక వనభోజనాలు అత్యంత ఉత్సాహంగా వినోద కార్యక్రమాలు, ఆటల పోటీలు, ప్రబోధాత్మక పాటల ఆలాపనల మధ్య విజయవంతంగా జరిగాయి. క్లబ్ గౌరవాధ్యక్షులు దుగ్గిశెట్టి బాలయ్య, అధ్యక్షులు జెబిఎం నాయుడు, ఉపాధ్యక్షులు కే. గోపీకృష్ణ, సి.శారద ట్రెజరర్ విద్యాసాగర్, కార్యవర్గ సభ్యులు పార్వతీ శంకర్, విద్యావతి, సుగుణ మొదలగు సభ్యుల నిర్వహణలో ఎల్డర్స్ వయసుకు తగినట్లు వివిధ వినోద భరిత ఆటల పోటీలు స్త్రీ - పురుష విభాగాల్లో జరిగాయి. వన భోజనాల కార్యక్రమానికి దాదాపు యాభై మంది ఎల్డర్స్ క్లబ్ సభ్యులు కుటుంబ, బంధు మిత్ర సమేతంగా పాల్గొన్నారు.

భారీ వర్షాలకు ముందస్తు చర్యలు : కమిషనర్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ : రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. విపత్కర పరిస్థితుల్లో యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకునేందుకు సిబ్బంది అందరూ సంసిద్ధంగా ఉండాలని సూచించారు.నగర పాలక సంస్థ కార్యాలయంలోని డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని ప్రజలనుంచి అర్జీలను స్వీకరించారు. అందుకున్న సమస్యలకు నిర్దిష్ట గడువులోపు పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. 35 ఫిర్యాదులను స్పందన వేదికలో కమిషనర్ అందుకున్నారు. సమస్యలు పునరావృతం కాకుండా నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు.అనంతరం అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ మిచౌన్గ్ తుఫాను ప్రభావంతో నగర వ్యాప్తంగా కూలిన రొడ్ల ప్రక్కన వున్న వృక్షాలను పూర్తిగా తొలగించాలని , నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణ పనులను చేపట్టాలని ఆదేశించారు.రానున్న భారీ వర్షాలపై ప్రత్యేక దృష్టి సారించి, నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనుల్లో పారిశుద్ధ్య నిర్వహణ పనులు సక్రమంగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. వర్షాలకు అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలలో, రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని పారుదల కాలువల్లో పూడికతీత పనులు చేపట్టి నీటి ప్రవాహానికి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.స్పందన సమస్యలకు సంబంధిత విభాగాల ఉన్నతాధికారుల అనుమతుల మేరకు నాణ్యమైన పరిష్కారం అందించి క్లోజ్ చేయాలని కింది స్థాయి సిబ్బందికి కమిషనర్ సూచించారు.స్పందన అర్జీలను సంబంధిత విభాగాల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం అందించాలని సూచించారు.స్పందన వేదికలో అందించే ఫిర్యాదుల సంఖ్యను తగ్గించేందుకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు. అన్ని విభాగాల ఉన్నతాధికారులు తమ విభాగాల పని తీరును మెరుగుపరిచేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించుకోవాలని కమిషనర్ సూచించారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

ఏఐటీయూసీ కార్మికుల నిరసన

విశాలాంధ్ర-ఆత్మకూరు: మున్సిపల్ కార్మికులు ఏళ్ల తరబడి పలు సమస్యలు పరిష్కారంకాక ఇబ్బందులు పడుతున్నారని వారికి గతంలో ఇచ్చిన హామీ మేరకు శాశ్వత ఉద్యోగులుగా చేయడం, తదితర వాటిని నెరవేర్చాలని పలువురు కార్మిక నాయకులు డిమాండ్ చేశారు. ఏఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ఆత్మకూరు మున్సిపల్ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. యూనియన్ నాయకుడు హజరత్తయ్య, నాగరాజులు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని హామి ఇచ్చారన్నారు. నిరసన అనంతరం కమిషనర్కు వినతి పత్రం అందజేశారు. పలువురు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలను వెంటనే పరిష్కరించండి -ఆర్డీఓ మధులత

విశాలాంధ్ర-ఆత్మకూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో అందే అర్జీలను పరిశీలించి వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వాటిని ఆన్లైన్లో నమోదు చేయాలని మండలాల రెవెన్యూ అధికారులను ఆదేశించినట్లు ఆత్మకూరు ఆర్డీఓ కె మధులత అన్నారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 8 అర్జీలు అందినట్లు ఆమె తెలిపారు. గ్రామాల్లోని భూ సమస్యలు అక్కడే పరిష్కరించలేకుంటే ఆర్డీఓ కార్యాలయంలో రెవెన్యూ కోర్టు నిర్వహించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఓ సుబద్ర, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తుఫాన్ సాయం అందజేత

విశాలాంధ్ర-ఆత్మకూరు: గత వారంలో కురిసిన తుఫాన్ భారీ వర్షాలకు ఆత్మకూరు పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లో ఇబ్బందులు పడిన బాధితులకు ప్రభుత్వ సాయం ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా 7వ వార్డు పరిధిలో సుమారు 30 కుటుంబాలకు కౌన్సిలర్ సయ్యద్ నౌషాద్ బేగం, సచివాలయ అడ్మిన్ సురేంద్రల ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, బియ్యం పంపిణీ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు వారం రోజుల వ్యవధిలోనే తుఫాన్ సాయం అందజేయడం పట్ల బాధితులు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రభుత్వం నియంత ధోరణి విడనాడాలి

-నాదెండ్ల మనోహర్ అక్రమ అరెస్టు సరికాదు

-దౌర్జన్యాలు,దోపిడీలకు త్వరలో చమర గీతం..

-జనసేన జిల్లా అధ్యక్షుడు మనక్రాంత్ రెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : వైసీపీ ప్రభుత్వం నాలుగున్నర ఏళ్లుగా నియంత ధోరణితో పాలన సాగిస్తుందని, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనక్రాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. స్థానిక మినీ బైపాస్ జనసేన జిల్లా ప్రధాన కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మనుక్రాంతి రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలోదౌర్జన్యాలు, దోపిడీలు అధికమయ్యాయని విమర్శించారు. అటువంటి దాడులకు భయపడేది, ఊరుకునేది లేదని వైసిపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విశాఖ పట్నంలో తమ నాయకులు నాదెండ్ల మనోహర్ ను అక్రమంగా అరెస్టు చేశారని, తాము ఖండిస్తున్నామని తెలిపారు. తక్షణమే ఆయనను విడుదల చేయాలని లేని పక్షంలో, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తగు చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ముఖ్యంగా ఈ వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కడం , హౌస్ అరెస్టులు చేయడం తప్ప అభివృద్ధి చేయడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. రానున్న ఎన్నికల అనంతరం టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజుల దగ్గరలోనే ఉన్నాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు డి. సుజయ్ బాబు, నగర నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరరామిరెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మున్వర్ , మండలాధ్యక్షులు జగదీష్ రెడ్డి , మాధవ్ , నగర డివిజన్ ఇంచార్జులు సుల్తాన్ బాషా , పవన్ , ఉదయ్ , బాలాజీ , నగర నాయకులు దినేష్, పాల్గొన్నారు.

జగనన్న చేసిన సంక్షేమాన్ని తెలపండి

విశాలాంధ్ర-ముత్తుకూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమాలను వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీపీ గండవరపు సుగుణ, బ్రహ్మదేవుమ్ సచివాలయ గృహసార్థుల కన్వీనర్ మస్తాన్ లు. సోమవారం మండలంలోని బ్రహ్మదేవుని సచివాలయం 1, లో అభివృద్ధి సంక్షేమ పట్టికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ కుమార్, జడ్పిటిసి సభ్యులు బందెల వెంకట రమణయ్య, బ్రహ్మదేవం కైలాస నాగేశ్వర కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ సుబ్రహ్మణ్యం, సచివాలయ గృహ సారధులు, సర్పంచ్ సుధాకర్, పాల్గొన్నారు.

నంది నాటకోత్సవాల న్యాయనిర్ణేతల జ్యూరీ సభ్యునిగా నవజ్యోతి మల్లెన్న

విశాలాంధ్ర - కావలి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నంది నాటకోత్సవాల జ్యూరీ సభ్యునిగా కావలి పట్టణానికి చెందిన ప్రముఖ నాటక రచయిత, దర్శకులు, నాటకపరిషత్ నిర్వాహకులు ఏవి మల్లేశ్వరరావును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. డిసెంబర్ 23వ తేదీ నుండి 29వ తేదీ వరకు గుంటూరు నగరంలోని విజ్ఞాన్ కళా మందిర్ లో నంది నాటక పోటీలు జరుగనున్నాయి. గత నాలుగు దశాబ్దాలుగా నవజ్యోతి మల్లెన్నగా ప్రసిద్ధుడైన మల్లేశ్వరరావు జిల్లాలోని నలుమూలలా నాటకాల దర్శకునిగా అనేక మంది నటులను తయారుచేసారు. వాటిలో పలువురు సినిమా, బుల్లితెర పరిశ్రమలలో నిలద్రొక్కుకున్నారు. వారు స్వయంగా రచించి, దర్శకత్వం వహించిన నాటికలు బంగారు నంది బహుమతులతో పాటు వివిధ ప్రతిష్టాత్మక అవార్డులు పొందాయి. వారు రచించిన నాటకాలపై పరిశోధన చేసిన వారిలో ఇద్దరు డాక్టరేట్లు పొందారు.

విజయవాడలో ప్రముఖ నటులు, ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన జ్యూరీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు పాల్గొన్న మల్లేశ్వరరావు జ్యూరీ సభ్యునిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సోమవారం డిఆర్ కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు మన్నెమాల గోవిందరెడ్డి, అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, ప్రధాన కార్యదర్శి, విశ్రాంత తహసీల్దార్ సూరిశెట్టి హరనాథ్, రెడ్ క్రాస్ భాద్యులు రవిప్రకాష్, ప్రసంన్నాంజనేయులు, నవజ్యోతి సభ్యులు విజయభాస్కర్, నచికేత్ తదితరులు మల్లేశ్వరరావు కు అభినందనలు తెలిపారు.

ఎడ్యుకేషన్ టుడేసర్వేలోజిల్లాలో అదానివరల్డ్ స్కూల్ మొదటి స్థానం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఎడ్యుకేషం టుడే.కో నిర్వహించిన సర్వేలో 2023 సంవత్సరానికి గాను నెల్లూరుజిల్లా ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం పోర్ట్ లో గల అదానీ వరల్డ్ స్కూల్ నెల్లూరు జిల్లాలో నెం.1 సిబిఎస్ఇ స్కూల్ గా నిలిచింది అని పాఠశాల ప్రధానోపాధ్యా యలు సత్యనారాయణ సిరియాల సోమవారం తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ విద్యాపరమైన అభివృద్ధి,ప్రణాళిక పరమైన భోదన, క్రీడల విద్య, మౌలిక సదుపాయాలు, సమాజ సేవ,సమగ్రఅభివృద్ధి, సంపూర్ణ విద్య, విద్యార్థుల మానసిక శ్రేయస్సు, విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ, అభ్యాసం మొదలగు విషయాల ఆధారంగా దేశంలోని మొత్తం 1850 పాఠశాలల నుంచి అత్యుత్తమ 400ం సి.బి.యస్.ఇ స్కూల్స్ ఎంపిక చేయబడ్డాయి అని , అందులో భాగంగాకృష్ణపట్నంలోగల అదానీవరల్డ్ స్కూల్ నెల్లూరు జిల్లాలో మొదటిస్థానంలో రావడంగర్వంగా భావిస్తున్నాముఅని తెలియజేశారు. బెంగళూరులోనిదితాజ్ బెంగళూరు ఎయిర్ పోర్ట్‌లో నిర్వహించిన ఇండియా స్కూల్ మెరిట్ అవార్డ్ 2023 సోమవారం ప్రదానోత్సవంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ పాల్గొని జ్ఞాపికను అందుకున్నారు.ఈ అవార్డు కు ఎంపిక కావడం పట్ల పోర్ట్ సీఈఓ జిజె రావు, ఉపాధ్యాయులు,సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

సోమిరెడ్డికి రాజకీయంగా కాలం చెల్లింది :మంత్రి కాకాణి

విశాలాంధ్ర-మనుబోలు: సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కు రాజకీయంగా కాలం చెల్లిపోయిందని వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి విమర్శించారు.మనుబోలు మండలం తీర ప్రాంత గ్రామాలైన వెంకన్నపాలెం, బద్దివోలు, కొలనుకుదురు,కట్టువపల్లి గ్రామాల్లో వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పర్యటించారు. ముందుగా వెంకన్నపాలెం గ్రామంలో అడపాల శివారెడ్డి ఆధ్వర్యంలో తుఫానుకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి ఎనభై శాతం సబ్సిడీతో విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక మీడియాతో ఆయన మాట్లాడుతూ మిచోన్ తుఫాన్ పై చంద్రబాబు వ్యాఖ్యలు అర్ధరహితం అని అన్నారు. వైసిపి ప్రభుత్వం రైతు పక్షపాతి అని వివరించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని అన్నారు. సర్వేపల్లి ప్రజలకు అండగా నిలవాల్సిన సోమిరెడ్డి డిస్కో డాన్సర్‌లా వచ్చి వెళుతున్నారని విమర్శించారు. ప్రజలకు అవసరమైన సమస్యలపై పోరాడాల్సింది పోయి సైదాపురం ,పొదలకూరు సిలికాపై వ్యాపారాలు కమిషన్లు దండుకుంటున్నారని విమర్శించారు. ఫోటోలకి ఫోజులిస్తున్న సోమిరెడ్డి ఆయన తనయుడపద్ధతి మార్చుకోవాలన హితవు పలికారు. నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పట్టని సోమిరెడ్డి పగటి వేషాలు వేస్తున్నారని అన్నారు .సర్వేపల్లి నియోజకవర్గంలో తుఫాన్ తాకిడికి దెబ్బతిన్న ప్రజలను రైతులను ఆదుకునే ప్రయత్నంలో ఉన్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ ,మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి ,దాసరి భాస్కర్ గౌడ్ ,మనుబోలు ఉపసర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, మన్నెమాల సాయి మోహన్ రెడ్డి అడపాల శివకుమార్ రెడ్డి, సుధీర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శశిరెడ్డి శానంపూడి సురేందర్ రెడ్డి, గుండాల ఆది నారాయణ, ధనుంజయ రెడ్డి ,సర్పంచ్ వెంకట రమణయ్య ,ముంగ రవీందర్ రెడ్డి,రమణయ్య వెంకన్నపాలెం సర్పంచ్ పెంచులమ్మ ,అన్ని శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్ధ్య పనులు చేపట్టిన సర్పంచ్ రామారావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : మండలంలోని పాలూరు, దొండపాడు గ్రామంలో పారిశుధ్య పనులను సర్పంచ్ రామారావు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులు క్రితం తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు గ్రామంలో ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పారిశుధ్య పనులకు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. గ్రామ ప్రజలు తాగే మంచినీటి మోటర్ మరమ్మతులకు గురవడంతో మంచినీటి సమస్య లేకుండా ట్యాంకర్ల ద్వారా మంచినీటిని ప్రజలకు సరఫరా చేయటం జరిగిందని తెలిపారు. పారిశుద్ధ కార్మికులకు గ్రామ ప్రజలు సహకరించి గ్రామంలో ఎటువంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

గోషా హాస్పిటల్ నిర్మాణ పనులు తిరిగి ప్రారంభించాలి
ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సోమవారం స్పందన కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ జియా ఉల్ హక్ మీడియాతో మాట్లాడుతూ నెల్లూరులో పాత మునిసిపల్ కార్యాలయం ఎదురుగా గతంలో రూ.4 కోట్ల నిధులతో గోషా హాస్పిటల్ (మేటర్నిటీ హాస్పిటల్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసి నిర్మాణ పనులు ప్రారంభం అయి 50 శాతం పనులు జరిగి నిర్మాణ పనులు నిలిపి వేశారన్నారు. పేద మహిళలు డెలివరీ సందర్భాల్లో ఎలాంటి ఇబ్బంది పడకుండా గౌరవ ప్రదంగా ఉండాలనేఆలోచనతో ప్రారంభించారు. కావున ప్రభుత్వం అతి త్వరగా హాస్పిటల్ నిర్మాణ పనులు తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్రఉపాధ్యక్షులు మౌలానా అబ్దుల్ అజీజ్, వెల్ఫేర్ పార్టీ జిలాని,ఎస్డిపిఐఆబిద్,అబ్దుర్ రెహేమాన్,రఫీ హఫీజ్, జాఫర్, జబ్బార్ జమీర్ పాల్గొన్నారు.

ఆగిపోయిన రాయి తోలారు రహదారి నిర్మాణం.!

విశాలాంధ్ర-లింగసముద్రం : మండల పరిధిలోని చిన్న పావని సత్యనారాయణపురం రహదారిని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఈ రెండు గ్రామాల నడుమ రహదారిని మరమ్మ త్తులు చేసేందుకు రాయితోలి రెండు నెలలుగా నిర్మాణం నిలుపుదల చేయటంతో ఆ రహదారి గుండా ప్రయాణించే ప్రయాణికులు ప్రయాణ సమయంలో ప్రమాదాలకు గురవుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్న దారుణ పరిస్థితికి కారణం ఏదైనా ఫలితం అనుభవిస్తుంది. ప్రయాణికులు ప్రజలే కదా అనే భావన ప్రజల నుండి వస్తుంది. పెద్ద రాళ్ల తోలటంతో రహ దారిపై వాహ నాలు ద్విచక్ర వాహనాలు నడపాలంటేనే నరకం కళ్ళ ముందు కనిపించడంతో వాహన దారులు వేరే మార్గం ద్వారా ప్రత్యా మ్నాయంగా ప్రయాణం చేయాల్సిన దుస్థితి ఆవేదన కలిగిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రహదారి నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని ప్రజలు ప్రయాణికులు ప్రాధేయపడుతున్నారు.

యూనియన్ బ్యాంక్ Union Bank of India

అస్సెట్ రికవరీ బ్రాంచ్
2/3, రాజా బిల్డింగ్, ఎస్.ఆర్ రోడ్, బెంగళూరు-560 002
సంప్రదించు నెం: 8369255990, 080-29570555
ఇ-మెయిల్: Ubin0555991@unionbankofindia.bank

స్థిర ఆస్తి విక్రయానికి అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా.. ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుంచి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు ఈ కింద పేర్కొన్నట్లుగా బకాయిలను తిరిగి రాబట్టేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి (సెక్యూర్డ్ క్రెడిటార్) ద్వారా లాంఛనంగా స్వాధీనంలోకి తీసుకున్నదైన సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టుపెట్టిన/చార్జి చేసినటువంటి ఈ కింద వివరించిన స్థిర ఆస్తిని ఈ కింద పేర్కొన్న తేదీన **"ఎచ్చట ఉన్నది ఉన్నట్లు", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏముంటే అది"** ప్రాతిపదికపై విక్రయించబడును. రిజర్వు ధర మరియు డిపాజిట్ చేయాల్సిన ధరావత్తు సొమ్ము ఈ కింద తెలపడమైనది:

హామీగాపెట్టిన రుణదాత పేరు మరియు చిరునామా: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసెట్ రికవరీ బ్రాంచ్,#2/3, రాజాబిల్డింగ్, ఎస్ఆర్ రోడ్, బెంగళూరు-560002.
రుణగ్రహీత, సహ-రుణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా:
రుణగ్రహీతలు: (1) ఎం/ఎస్ ధ్రువ్ లైఫ్ సైన్సెస్ ప్రై.లి. లిమిటెడ్ 695 1వ అంతస్తు, 9వ మెయిన్, ఇందిరానగర్ 1వ స్టేజ్, బెంగళూరు-560038,కర్ణాటక. **(2)** శ్రీ శ్రీవర్ధన్ రెడ్డి వానిపెంట (హామీదారు), తండ్రి నరసారెడ్డి, ఫ్లాట్ నెం.15, ఫేజ్ 3, రోడ్ నెం. 71 జూబ్లీ హిల్స్, హైదరాబాద్ 500033. **(3)** శ్రీ హర్షవర్ధన్ రెడ్డి వానిపెంట (హామీదారు) తండ్రి నరసా రెడ్డి, ఫ్లాట్ నం. 501 4వ అంతస్తు, స్పాడిక్స్ అపార్ట్‌మెంట్, ఆస్తి నం. 39, రాయల్ ఆర్చిడ్ హోటల్ రోడ్, మునియెల్లప్ప గార్డెన్, కొడిహళ్లి ఆఫ్ ఎయిర‌పోర్ట్ రోడ్, బెంగళూరు-560 008, **(4)** శ్రీ శ్రీనివాస్ పెన్మెత్స (హామీదారు) తండ్రి విశ్వనాథ రాజు, ఇంటి నం. 2/3 /ఏసి/32, అపర్ణ కౌంటీ, మాతృశ్రీనగర్ వెనుక, మియాపూర్, హైదరాబాద్ 500049.

బకాయి మొత్తం: 30/11/2023 నాటికి రూ.9,41,06,434.72 (తొమ్మిది కోట్ల నలభై ఒక్క లక్షల ఆరువేల నాలుగువందల ముప్పైనాలుగు రూపాయల డెబ్బైరెండు పైసలు మాత్రమే) మరియు భవిష్యత్తు వడ్డీ/వ్యయం/దానిపై ఖర్చులు.
అమ్మకానికి పెట్టిన హామీగా ఉంచిన స్థిర ఆస్తుల వివరాలు: శ్రీ హర్షవర్ధన్ రెడ్డి వానిపెంట (హామీదారు)కు చెందిన ఆస్తి.
ఎస్పీఎస్సార్ నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, పద్మావతి గ్రీన్ సిటీ దగ్గర, బాలాజీనగర్ ఎక్స్‌టెన్షన్, ఎన్‌హెచ్-5 యొక్క తూర్పు పక్క, ఎంపీ హరిజనవాడ ఏరియా దగ్గర, సర్వే నం.784-బి, పి.ఆర్. నం.59/70, ప్లాట్ నం.22&21, డి.నం.16-111-1670 దగ్గర ఉన్న 4145.00 చదరపు అడుగుల నివాసిత ఖాళీ స్థలం మొత్తంగా. హద్దులు: తూర్పు: ఎస్.నం.784/బి-భాగం & 784/ఏ1, పడమర: లేఅవుట్ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.21 యొక్క మిగిలిన స్థలం, దక్షిణం: కావల లక్ష్మయ్య భూమి.

ఇ-వేలం తేదీ మరియు సమయం: 29.12.2023 ఉ.11.00 గం. నుండి సా. 4.00 గంటల మధ్య (10 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపులతో)
ఇ-వేలం వెబ్‌సైట్-www.mstcecommerce.com
ఇఎండి సమర్పించడానికి చివరి తేదీ: బిడ్డర్లు ఇక్కడ పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనేందుకు వారి ఎంఎస్‌టిసి గ్లోబల్ వాలెట్‌లో ఇఎండి మొత్తం కంటే తక్కువ కాకుండా తగినంతగా ఉంచాలి
ఇ-వేలం ప్రారంభ రిజర్వ్ ధర: రూ. 46,24,000/-
(నలభైఆరు లక్షల ఇరవైనాలుగు వేల రూపాయలు మాత్రమే) డిపాజిట్ చేయవలసిన ధరావత్తు **సొమ్ము మొత్తం: రూ. 4,62,400/-**
(నాలుగు లక్షల అరవైరెండు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే)

విక్రయం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు దయచేసి ఇక్కడ పేర్కొన్న లింక్ లో చూడగలరు. **(1) https://www.ibapi.in (2) www.unionbankofindia.co.in** ఉద్దేశిత కొనుగోలుదారు **https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp** ద్వారా నమోదు చేసుకోవలెను.
ఆన్‌లైన్ ఇ-వేలం నిర్వహించు వెబ్‌సైట్: **https://www.mstcecommerce.com**
వేలంసంబంధిత ప్రశ్నల కోసం **eauctionhelpdesk@unionbankofindia.bank** లేదా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, డి.నం.2/3, రాజా బిల్డింగ్, ఎస్.ఆర్ రోడ్, బెంగళూరు - **560002** & మెయిల్ ఐడి : **ubin0555991@unionbankofindia.bank**ని మరియు ఆస్తి వేలం మరియు తనిఖీ వివరాలను తెలుసుకోవడానికి బ్రాంచ్ మేనేజర్ శ్రీ గోపాల్ ను సంప్రదించండి: , నం.**8369255990, 080-29570555**లను సంప్రదించగలరు.

ప్రదేశం : బెంగళూరు
తేదీ : 08-12-2023,
సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పేదల కోసం నవరత్నాలు : మేకపాటి

విశాలాంధ్ర-ఉదయగిరి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకం పేదల కోసమేనని నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బిట్ 3 సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌క జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చి దాదాపు హామీలన్నీ అన్నారు సచివాలయాలను ఏర్పాటు చేసి పాలనను ప్రజల వద్దకి చేర్చారన్నారు. వాలంటీర్లను ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి చెందుతుందన్నారు పట్టణంలోని మూడు సచివాలయ పరిధిలో దాదాపుగా 60 కోట్ల రూపాయలు ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు ద్వారా అందజేసిందన్నారు రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేసేందుకు అమ్మ ఒడి విద్యార్థి వన అనే పథకాలు ప్రవేశ పెట్టినారు అన్నారు. అనంతరం శకునాలపల్లి సచివాలయానికి ఆడుకుందాం రా క్రీడా కిట్టును అందజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి మండల కన్వీనర్ గానుగుంట పల్లి ఓబుల్ రెడ్డి (సీఎం) మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి జిల్లా కోఆప్షన్ నెంబర్ గ్రామ సర్పంచ్ గ్రామ పంచాయతీ ఉపాధ్యక్షుడు షేక్ ముర్తుజా హుస్సేన్ గడాల్సి ఎద్దాని పంచాయతీ కార్యదర్శి ఆర్ నరసయ్య వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లీగల్ నోటీసు

మాక్లైయింట్సు అయిన 1. పాలడుగు నరసింహారావు భార్య సరళ. 2. పాలడుగు నరసిహారావు కుమార్తె ప్రవళ్ళికలు ఇచ్చిన సమాచారం మేరకు ఇందుమూలముగా తెలియపరచుట ఏమనగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కందుకూరు పట్టణం, సాయినగరు నందు సర్వేనెంబరు 274/2 హెచ్ పూర్తి విస్తీర్ణం య. 1.12 సెంట్లుకు సరియగు 22వ వార్డు డోర్ నెంబరు. 22-2-23/4 గల ఇంటికి ఉత్తరం డోర్ నెంబరు 22-2-41 గల ఇంటికి హద్దులు: తూర్పు . చలంచర్ల మానస గారి తాలూకా ఆస్థి హద్దు దక్షిణం. ఈ ఆస్థికి చిల్లర మురహరిరావు గారు మద్యన వదులుకున్న బాట. పడమర. 18 అ॥లు వెడల్పుగల మున్సిపాలిటీ బజారు. ఉత్తరం.పాలడుగు వెంకటేశ్వర్లు యింటి హద్దు.
గల ఇంటిని పైన తెలిపిన నాక్లైయింటు 1వ వారికి భర్త మరియు రెండవ వారికి తండ్రి గారైన పాలడుగు నరసింహారావు తండ్రి లేట్ చంద్రయ్య అమ్ముటకు ప్రయత్నం చేయుచున్నారనియు ఆ ఇల్లుకు మాక్లైయింటు వారసులైయున్నదనియు ఆస్థలం పూర్వార్థితపు ఆస్థియు మా మొదటి క్లైయింటు ఆమె తండ్రి యొద్ద కొంత మరియు ఆమెలోన్ ద్వారా పెట్టుబడి పెట్టి నిర్మించినదనియు, సదరు పాలడుగు నరసింహారావు తాగుడుకు, చెడుఅలవాట్లకు బానిసై కుటుంబాన్ని అశ్రద్ధచేసి అమ్ముటకు ప్రయత్నం చేయుచున్నాడనియు మా క్లైయింటుకు తెలియకుండా పైఆస్థిని కొన్ననూ మరియు రిజిష్టరు చేయించుకొన్ననూ చట్టపరంగా మా క్లైయింటు తీసుకొనుచర్యలకు బాధ్యులగుదురని తెలియ పరచుచున్నాము.

కరవది రాఘవరావు, కె. అరుణ
అడ్వకేట్స్, ఒంగోలు

మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర మహా సభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కావలి : ఏఐటీయూసీ అనుబంధ ఆంధ్రప్రదేశ్ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర రెండవ మహా సభలు డిసెంబర్ 23వ తేదిన విశాఖపట్నం లో జరుగుతాయని, మత్స్యకారులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఎపి మత్స్యకార సంఘం కన్వీనర్ పి. నాగాంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో మహా సభల కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లాలోని మత్స్యకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మిచాంగ్ తుఫాన్ వలన అనేక కష్ట, నష్టాలను అనుభవించారని తెలిపారు. ఈ మహా సభల్లో మత్స్యకారుల సమస్యలను చర్చించి, కొన్ని తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లోని మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, మత్స్యకారులకు మార్కెట్, వసతులు కల్పించాలని, వేటకు వెళ్లే ప్రతి మత్స్యకారుడికి మత్స్యకార భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ చిన్ని రాజ గోపాల్, కో-కన్వీనర్ కొమరి నందన్న, సీపీఐ కావలి నియోజకవర్గ కార్యదర్శి కొప్పొర్తి నాగరాజు పాల్గొన్నారు.

భారీ మైనింగ్ స్కాములకు అడ్డాగా ఉమ్మడి నెల్లూరు జిల్లా- మాజీ మంత్రి సోమిరెడ్డి ఆరోపణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఈ రోజుటి వరకు వైసీపీ మైనింగ్ మాఫియా ఎత్తేసిన సిలికా విలువ రూ.4, 455 కోట్లు కోర్టు ఉత్తర్వులున్నా లెక్కచేయక పొదల కూరు మండలంలో యథేచ్ఛగా క్వార్ట్జ్ మైనిం గ్సొంతూరి పక్కనే క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ ఆపలేని మంత్రి కాకాణికి చీర, పసుపు, కుంకుమ,గాజులతో సారె పంపాలా,అక్రమ మైనింగ్ తో ప్రజల సొత్తును దోచేస్తున్న వారితో పాటు వారికి సహకరిస్తున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టం.ప్రతి ఒక్కరినీ జైలుకు పంపే వరకూ ఊరుకోం అని నెల్లూరులో టీడీపీ కార్యాల యంలో సోమవారంమీడియాతో పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక దేశంలో రెండే భారీ మైనింగ్ కుంభకోణాలు. ఒకటి ఓబులాపురం ఐరన్ ఓర్ మైనింగ్ స్కామ్ అయితే మరొకటి మధుకొడా బొగ్గు స్కామ్ ఇప్పుడు వాటి సరసన నిలిచేలాఉమ్మడి నెల్లూరు జిల్లాలో రెండుభారీ స్కాములు జరుగుతున్నాయి. ఒకటి సిలికాస్కామ్ అయితే ఇంకొకటి క్వార్ట్జ్ స్కామ్ నెల్లూరుకు ఈ స్కాములతో ఖ్యాతి తెచ్చిన ఘనత జగనన్నదే పోరాటాలకు, ఉద్యమాలకు పురిటిగడ్డ అయిన సింహపురిని మైనింగ్ కుంభకోణాలకు పుట్టి నిల్లుగా మార్చారు. సిలికా అక్రమ మైనింగ్‌ను గూగూల్ లొకేషన్ మ్యాపు లతో సహా బయటపెట్టాం. ఏపీఐఐసీ, డీకేటీ, దేవాదాయ, ప్రభుత్వ, ఎస్ఈజెడ్ భూములతో పాటు సొనకాలువల్లో సిలికాను ఎత్తేసిన స్కామ్ ను సంపూర్ణ ఆధారాలతో సహా వెలుగులోకి తెచ్చాంఈ స్కామ్ పై తిరుపతి కలెక్టర్, మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, మైనింగ్ డైరెక్టర్, ఏసీబీ, సీఐడీ, గూడూరు ఆర్డీఓ, మైనింగ్ ఏడీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఇరిగేషన్, జీఎస్టీ కౌన్సిల్, విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్, మైనింగ్ విజిలెన్స్ తో పాటు సీబీఐకి ఆధారాలతో సహా ఫిర్యాదు చేశాం.గూడూరు డివిజన్ లో 81 మైన్లకు గాను ప్రస్తుతం 22 మైన్లు మాత్రమే వర్కింగ్‌లో ఉన్నాయంటూ ఆర్టీఐ ద్వారా అధికారులు వెల్లడించారు.81 మైన్లు కలిపి 2 వేల ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, ప్రస్తుతం వర్కింగ్ లోఉన్న 22 మైన్లు 760 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నాయిఇవి కాకుండా ప్రభుత్వ,ఏపీఐఐసీ, డీకేటీ,దేవాదాయ ఎస్ఈజెడ్,సొనకాలువలకుసంబంధించినమొత్తం3 వేల ఎకరాల్లో సిలికాను అక్రమంగా ఎత్తేస్తున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో మైన్ల యజమానులకు నిబంధనల ప్రకారం వ్యాపారం స్వేచ్ఛగా చేసుకునే అవకాశం ఉండేది. వారికి నచ్చిన కంపెనీకి సిలికా విక్రయించుకుని ప్రభుత్వపరమైన పన్నులుచెల్లించేవారు.వైసీపీ అధికారంలోకి రాగానే మైన్ల యజమానులకు రూ.371 కోట్లు ఫెనాల్టీ విధించారు.తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో టన్నుకు రూ.100 లోపు ఉన్న మైనింగ్ పన్నును రూ.385కి పెంచారు.ఈ విధంగా పెనాల్టీలు,భారీగాపన్నులతో మైనింగ్ లీజులు కలిగిన వారిని తొక్కేశారు మొదట శేఖర్ రెడ్డి సిలికా సామ్రాజ్యాన్ని ఏలాడు. ఆ తర్వాత వామన కంపెనీ ఏకచక్రాధిపత్యంగా సిలికాను ఎత్తేసింది. ఇప్పుడు మూడో పెళ్లి కొడుకుగా శ్యాంసుందర్ రెడ్డి రంగప్రవేశం చేశాడు బ్రోకర్లు మారినా అంతిమంగా అక్రమ సంపాదన మొత్తం తాడేపల్లి ప్యాలెస్ లోని జగన్మోహన్ రెడ్డికే చేరుతోందితాడేపల్లి ప్యాలెస్ లో ఏ2 విజయసాయిరెడ్డి రిమోట్ కంట్రోల్ ద్వారా ఈ అక్రమ మైనింగ్ సామ్రాజ్యాన్ని నడిపిస్తున్నాడు ప్రతి నెలా ఒకటి, రెండు తేదీ ల్లోపే తాడేపల్లి ప్యాలెస్ కు ఇక్కడి బ్రోకర్లు కప్పం కట్టేస్తున్నారు.. మూడేళ్లలో ఈ రోజు వరకు రూ.4455 కోట్ల విలువైన సుమారు 3 కోట్ల టన్నుల సిలికాను ఎత్తేశారు. టన్నుకు రూ.385లెక్కన ట్యాక్స్ కడితే ప్రభుత్వానికి రూ.1035 కోట్లు చెల్లించాలి. ఈ రూ.4455 కోట్లు ఎక్కడిపోయాయి. రూ.1035 కోట్ల పన్నులో ప్రభుత్వానికిఎంతజమయింది.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విధించిన రూ.371 కోట్లలో ఇప్పటి వరకు ఎంత వసూలు చేశారు. ఫెనాల్టీ పేరుతో మైన్ల యజమానులను బ్లాక్ మెయిల్ చేసి మొత్తం తమ చేతుల్లోకి తీసుకున్నారు ఎవరు ఎక్కువ కప్పం కడితే వారిని బ్రోకర్లుగా నియమించుకుని ప్రజల సొత్తును దోచేసున్నారు. ఎంతో అరుదైన, సహజ సిద్ధంగా ఏర్పడిన సొనకాలువలను నామ రూపాల్లేకుండా చేస్తున్నారు.ఒక్కో ఎకరాలో 25 వేల టన్నులకు పైగా సిలికాను ఎత్తేస్తున్నారు. ఇంత దోపిడీ చరిత్రలో ఎక్కడా జరగలేదు.ఇటీవల మేం నేరుగా మైన్లలోకి వెళ్లి అక్రమంగా తవ్వకాలు జరిపిన భూములతో పాటు, అక్రమ డంపింగ్ యార్డులను మీడియాకు చూపించాం.తిరుపతికి వెళ్లి కలెక్టర్ ఎదుట అక్రమాలకు సంబం ధించిన ఆధారాలు బయటపెట్టాం. అయినా చర్యలు లేవు ఇన్ని అక్రమాలు జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు. ప్రజల సొత్తును కాపాడలేని వారికి ఐఏఎస్, ఐపీఎస్ హెూదాలెందుకు మైనింగ్ డీఎంజీపై క్రిమినల్ చర్యలు తీసుకోవడంతో పాటు సిలికా మైన్లను వాటి లీజుదారులకు అప్పగించాలి. సిలికాలో దోచేసింది చాలక ఇప్పుడు క్వార్ట్జ్ పై పడ్డారు క్వార్ట్జ్ మైన్లను కూడా వాటి యజమానులకు అప్పగించాలని డిమాండ్ చేస్తున్నాం.కానీ ఈ రోజు ఈ సమయానికి కూడా కోర్టు ఉత్తర్వులను సైతం తుంగలో తొక్కి యథేచ్ఛగా మైనింగ్ చేస్తున్నారు కోర్టును సైతం తప్పుదోవ పట్టించిన మైనింగ్ శాఖ అధికారులు ఫలితం అనుభవించక తప్పదు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కనుపూరు కాలువలో మట్టి ఎత్తేసుకుని మా పేరు చెబుతాడు. జెన్ కో బూడిదను అమ్మేసుకుంటూ నా కుమారుడు రాజగోపాల్ రెడ్డి అమ్మేశాడని బుకాయిస్తాడు. గ్రావెల్ తిప్పలు లేపేశారంటే అది కూడా మేమేనంటాడు. సిలికా, క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ పై పోరాటం చేస్తుంటే ఎంత ముట్టిందంటాడు .ఉమ్మడి నెల్లూరు జిల్లాలో భారీగా జరుగుతున్న మైనింగ్ కార్యాకలాపాల పర్యవేక్షణకు సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలి సోమిరెడ్డి డిమాండ్ చేశారు

నెల్లూరు నగరంలో జనసేనను బలోపేతం చేయాలి

విశాలాంధ్ర -నెల్లూరు సిటీ: నెల్లూరు నగరంలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ పిలుపు నిచ్చారు.జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో జనసేన పార్టీ నగర కమిటీ నగర డివిజన్ ఇంచార్జులతో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ అధ్యక్షతన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు ఆధ్వర్యంలో పార్టీ అంతర్గత సమావేశం నిర్వహించారు. అనంతరం ఓటర్ లిస్టలను వారి వార్డులలో పరిశీలన చేసుకునే దానికి డివిజన్ ఇంచార్జులకు అందజేశారు. జనసేన పార్టీ విజయం కోసం అందరూ కష్టపడి పని చేయాలని సూచించారు. భారీ మెజారిటీ వచ్చే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఆ తర్వాత 8 డివిజన్ ఇన్చార్జిగా గల్లా లోకేష్ ని నియమించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నగర, డివిజన్ కమిటీ నాయకులు జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రలో కాకర్ల

విశాలాంధ్ర - ఉదయగిరి : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న యువగలం పాదయాత్రలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌ను నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ ఆదివారం సాయంత్రం కలిశారు. కాకినాడ జిల్లా తుని నియోజక వర్గంలో జరుగుతున్న యువగళం పాదయాత్ర 3 వేల కిలోమీటర్ల పూర్తి చేసుకున్న సందర్భంగా నారా లోకేష్ ను కాకర్ల సురేష్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నారా లోకేష్ నియోజకవర్గం లో జరుగుతున్న రాజకీయపై చర్చించారని తెలిపారు. నియోజక వర్గంలో కార్యకర్తలకు అండగా ఉండాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో తెదేపా బలపరిచిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారని రానున్న ఎన్నికల్లో తెదేపా ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలో అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారని ముఖ్యంగా ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథం గురించి అడిగి అడిగి తెలుసుకున్నారు అని తెలిపారు.

మృతుల కుటుంబాలకు పసుపులేటి పరామర్శ

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని కప్పరాళ్ల తిప్ప విశ్వనాథ రావుపేటలలో మృతి చెందిన కుటుంబ సభ్యులను సోమవారం త్రిపుర కంస్ట్రక్షన్ అధినేత పసుపులేటి సుధాకర్ పరామర్శించాడు. విశ్వనాథరావుపేటలోని నిరుపేద గిరిజన కుటుంబాలకి చెందిన వ్యక్తులు జాతీయ రహదారిపై దగదర్తి మండలం ఉలవపాళ్ళవద్ద రోడ్డు ప్రమాదంలో మరణించడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశాడ. కప్పరాళ్ళ తిప్పలోని పిట్ల దానయ్య అనారోగ్య కారణంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేయడంతో పాటు ధైర్యం చెప్పారు. అంతకుముందు అల్లూరు మండలంలోని పలు దళిత కాలనీలను సందర్శించి తుఫాను బీభత్సంతో ఇంకా కోలుకొని కుటుంబాల వారితో మాట్లాడి అవసరమైన సహాయం చేశాడు పై కార్యక్రమంలో ఆయన వెంట పసుపులేటి వెంకటేశ్వర్లు పెట్ల ప్రత్యూష పసుపులేటి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు ఉన్నారు.

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని పెంకుల ఫ్యాక్టరీ సమీపంలోని శివాలయం వద్ద నిరుపేదలైన 125 మంది కి కావలి డివిజన్ గౌడ, కల్లుగీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు మోర్ల వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చలి కాలంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగిస్తామని వారు తెలిపారు.

ప్రజా సంపదను అన్యాక్రాంతం కాకుండా కాపాడండి

-కలెక్టర్ కు జనసేన నేత కిషోర్ వినతి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : పేదలకు హౌస్ ఫర్ ఆల్ పథకం ద్వారా ప్రజలకు ఇచ్చిన, ఇళ్ల స్థలాల సంపదను అన్నాక్రాంతం కాకుండా కాపాడాలని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్లోని స్పందన కార్యక్రమంలో కలెక్టర్ హరి నారాయణ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ పేదలకు హౌస్ ఫర్ ఆల్ కింద కేటాయించిన ఇళ్ల స్థలాలను పలువురు స్థానిక నాయకులు ఖబ్జా కోరల్లో కబ్జా అవుతున్నాయని ఆరోపించారు. పరమేశ్వరి నగర్, బలిజ భవన్ కు దగ్గరగా ఉన్న సర్వే నంబర్ 158, గచ్చి కాలవ ప్రక్కన నివసిస్తున్న పేదలకు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. 85 సెంట్లు భూమి సర్వే చేయించి 48 ప్లాట్లను రోడ్లు పోను 6 అంకణాలు గా విభజించడం జరిగిందని తెలిపారు. అనంతరం పలువురు ఆ స్థల విషయమై కోర్టుకు వెళ్లారని తెలిపారు.దాంతో పేదలకు ఇచ్చేందుకు ఆ స్థలం తాత్కాలికంగా నిలిచి పోయిందన్నారు. ఆ స్థలాన్ని పలువురు స్థానిక నాయకుల చేతివాటంతో, సచివాలయ సిబ్బంది చొరవతో, ఆ ఖాళీ ప్రదేశాలకు వీఎల్టి వేకెడ్ ల్యాండ్ టాక్స్ వేసి ఎమ్మార్వో సంతకాన్ని ఫోర్జరీ చేసి సొంత స్థలంగా రిజిస్ట్రేషన్ చేయించారని తీవ్రస్థాయిలో ఆరోపణలు ఉన్నాయన్నారు. తక్షణమే ఆ స్థలం అన్యాక్రాంతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. అన్నాక్రాంతంకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవస్సెస్ జిల్లా అధ్యక్షులు సుధా మాదవ్, జిల్లా జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, షాజహాన్, ఖలీల్, కేశవ, మౌనిష్ తదితరులు పాల్గొన్నారు.

కరేడు దళితుల భూసమస్యను పరిష్కరించండి

సిపిఐ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్‌కు వినతి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: హైకోర్టు ఉత్తర్వులు అమలు జరిపి తమ భూములు తమకు స్వాధీనపరిచి ఆన్లైన్ చేయాలని కరేడు గ్రామ దళితులు సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. గ్రామ సర్వే నంబర్ 1287/3 లో 8 .50 ఎకరాలు భూమి ఒక్కొక్కరికి 25 సెంట్లు చొప్పున 34 మందికి పట్టాలు ఇచ్చారని వారు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. భూములు అప్పగించడంలో అధికారుల అలసత్వాన్ని నిరసిస్తూ లోకాయుక్తలో 2017 లో కేసు వేయడం జరిగిందని ఆమెకు తెలిపారు. 2017 అక్టోబర్లో పొజిషన్ చూపించమని లోకాయుక్త ఆదేశాలు ఇచ్చారని వారు తెలిపారు. అప్పటికి అధికారులు స్పందించకపోవడంతో 2018 నవంబర్ నెలలో హైకోర్టును ఆశ్రయించామని వారు వివరించారు. పొజిషన్ చూపించి పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసినా రెవెన్యూ అధికారులు ఇంతవరకు పట్టించుకోలేదని వారు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ కూడా దళితుల భూములకు పొజిషన్ చూపించి పట్టాదారు పాస్ పుస్తకాలు విడుదల చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు.2019లో పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇచ్చి ఆన్లైన్ చేయవలసిందిగా కందుకూరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారని, తెలిపారు. ఉలవపాడు గ్రామ కాపరస్తుడు పెద్దనేని కొండప నాయుడు కొంత కాలం నుండి మా భూముల్లోకి మమ్మల్ని రానీయకుండా వస్తే చంపేస్తామని కులం పేరుతో దూషిస్తున్నారని ఆమెకు తెలిపారు. ఆయనపై ఉలవపాడు పోలీస్స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కోర్టు ఉత్తర్వలను గౌరవించి తమ భూములు తమకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటీయూసీ నియోజక వర్గ కార్యదర్శి వై.ఆనంద్ మోహన్, కరేడు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.